## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ,

### జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్.....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 02. రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు ఈరోజు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండా ఆవిష్కరించి, తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, తెలంగాణ రాష్ట్ర స్థాపనకు పాటుపడిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస్ పథకాల ద్వారా పేదలకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఒక్కో కుటుంబానికి రూ. 4 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తున్నాం," అని వెల్లడించారు.అయన ఇంకా ప్రజలను అభినందిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి అందరూ భాగస్వాములవ్వాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వేదికపై స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పార్టీ కార్యకర్తలు, సాధారణ ప్రజానీకం భారీగా హాజరయ్యారు.

## బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు, జాతీయ జెండా ఎగురవేసిన రామగుండం పార్టీ పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 02. 60 ఏండ్ల కల సాకారం రోజు, నాలుగున్నర కోట్ల ప్రజల నిరీక్షణ ఫలించిన రోజు, పరాయి పాలన నుంచి స్వపరిపాలన వైపు అడుగుడిన రోజు, కేసీఆర్ సచ్చుడు తెలంగాణ వచ్చుడో అని నినాదంతో 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం., మళ్లీ అడుగుపెడితే తెలంగాణ గడ్డపైనే అడుగు పెడతా అని... ఆ శపథాన్ని కేసీఆర్ సాధించిన రోజు, స్వరాష్ట్ర స్వప్నం సాకారం అయిన



రోజు, ప్రత్యేక జూన్ 02 తెలంగాణ రాష్ట్రం అవతరించిన రోజు పురస్కరించుకొని..రామగుండం పార్టీ పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, డాక్టర్ ముస్తఫా, మద్దికుంట శంకర్, శివరాత్రి గంగాధర్, బదావత్ సారయ్య నాయక్ , మాడిశెట్టి రవి, దారంగుల కుమార్, మద్ది అన్వేష్, ఆసాది వేణుగోపాల్, ఎండి అథారుద్దీన్, కత్తెరమళ్ళ నర్సింగ్,డాక్టర్ లక్ష్మీరాజం,షేక్ ఇంతియాజ్,ఎం.డి రఫీఒద్దీన్, మాచర్ల నరేష్, ఎండి నయీమ్, ఇందారం మల్లేష్, లక్ష్మణ్, కాగితాల సాయికృష్ణ, పుల్లకోల్ల ప్రశాంత్, మేడి రవి, గసికంటి మల్లేష్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు

### సీతంపేట లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను సీతంపేట బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షులు డా .బండి రజినీ కుమార్ హాజరయ్యారుమరియు సీతంపేట క్రాస్ రోడ్డు వద్ద మండల పార్టీ అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారుమరియు గ్రామం లో గ్రామ పార్టీ అధ్యక్షులు సమ్మయ్య పార్టీ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో హాసన్ పర్తి మండల యూత్



నాయకులు మేక భగవాన్ రెడ్డి , ఎల్లాపూర్ మాజీ సర్పంచులు కుమార్ , రామకృష్ణ రెడ్డి, మల్లా రెడ్డి పాక్స్ వైస్ చైర్మన్, ఎల్లాపూర్ గ్రామ పార్టీ దోమ శ్రీనివాస్, సీతంపేట మాజీ సర్పంచులు శరత్ కుమార్, జనార్ధన్, మాజీ ఎంపీటీసీ రజిత చేరాలు, మాజీ ఉప సర్పంచ్ భగవాన్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు, మద్దెల తిరుపతి,గంగిల భాస్కర్ రెడ్డి, రవి,బిళ్ళ రాజు, వీర స్వామి, చిరంజీవి, మరియు సోషల్ మీడియా కన్వీనర్ బండారి అశోక్, తదితరులు పాల్గొన్నారు

## ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాడుదాం సిపిఐ



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : కూటమి ప్రభుత్వం గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి. సిపిఐ పార్టీ పెదకాకాని.ఇళ్ల స్థలాలు సాధించేంతవరకు పోరాడుదాం, సిపిఐ గుంటూరు జిల్లా రైతు సంఘం నాయకులు కొల్లి రంగారెడ్డి.భారత కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు ఈరోజు పెదకాకాని మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెదకాకాని సిపిఐ పార్టీ కార్యదర్శి పాటిబండ్ల డేవిడ్ రాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు పల్లెలలో మూడు సెంట్లు స్థలాలు కేటాయించి, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. గత ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే పట్నాలలో రెండు సెంట్లు, పల్లెలో మూడు సెంట్లు ఇవ్వటంతో పాటు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడంతో పాటు, మేనిఫెస్టోలో ప్రకటించి ఎన్నికల అనంతరం గెలిచి మంత్రి వర్గ సమావేశంలో తీర్మానం చేసి, జీవో విడుదల చేయడం జరిగిందన్నారు. ఆ జీవో ప్రకారం పెదకాకాని మండలంలోని గ్రామాల్లో నివసించే నిరుపేదలకు మూడు సెంట్లు స్థలాలు కేటాయించి అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు, గృహోపకరణాలు రేట్లు పెరిగిన కారణంగా 5 లక్షల రూపాయలు ఇచ్చి, లబ్ధిదారులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదవాడి పక్షాన నివేసిన స్థలాలు ఇచ్చేంతవరకు ఎర్ర జెండా పోరాడుతూనే ఉంటుందన్నారు. పెదకాకాని తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తాసిల్దారు ఈ వినతి పత్రాన్ని కలెక్టర్ కి పంపిస్తానని, పేదలకు న్యాయం జరిగే దానికి తన వంతు సహకారం అందిస్తానని బాధితులకు వివరించినారు.ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్, మహిళా సమైక్య గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి రెంటాల కుమారి, షేక్ బాషీద్, ఆర్ల దేవిక మరియు నివేసిన స్థలాలు లేని బాధితులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో "శ్రీ మహా ఫాన్సీ 1 గ్రామ్ గోల్డ్ జ్యువెలరీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మనాలి ఠాకూర్...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 02. గోదావరిఖని నగరంలోని లక్ష్మీనగర్ లో నూతనంగా ఏర్పాటైన "శ్రీ మహా ఫాన్సీ 1 గ్రామ్ గోల్డ్ జ్యువెలరీ షాప్" ను సోమవారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి, సామాజిక సేవాకారిణి, శ్రీమతి మనాలి ఠాకూర్



ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, "పొదుపు వ్యాపార రంగంలో మహిళలకు ఆకర్షణీయమైన ధరలకు మెరుగైన డిజైన్లతో అందుబాటులో ఉండే జ్యువెలరీ షాపులు అవసరం. ఈ దిశగా శ్రీ మహా ఫాన్సీ జ్యువెలరీ షాప్ ఓ మంచి ప్రయత్నం. మహిళల అభిరుచులకు అనుగుణంగా ట్రెండీ, స్టైలిష్, ఖరీదుకేమీ కాకుండా అందుబాటులో ఉండే ఆభరణాలు ఇక్కడ లభ్యమవుతాయని ఆశిస్తున్నాను ఆని అన్నారు.ఈ ప్రారంభ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. షాప్ యజమానులు మాట్లాడుతూ, "ప్రతి తరం అభిరుచులను దృష్టిలో ఉంచుకుని మేము వెరిటీ కలెక్షన్ ను అందుబాటులోకి తీసుకొస్తున్నాం నాణ్యతతో పాటు వినియోగదారుల సంతృప్తే మా లక్ష్యం, అని తెలిపారు.

## చింతగట్టు లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు నేతృత్వంలోవర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జి మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలు మేరకు ఈ రోజు 65 డివిజన్ గూగులోతు దివ్య రాణి రాజు నాయక్ ఆద్వర్యం లో చింతగట్టు లో నాలుగున్నర కోట్ల ప్రజల నిరీక్షణ ఫలించిన రోజుపరాయి పాలన నుంచి స్వపరిపాలన వైపు అడుగుడిన రోజు కేసీఆర్ సచ్చుడు తెలంగాణ వచ్చుడో అని నినాదంతో14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తో సాధించుకున్న తెలంగాణ



రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 సందర్భంగా చింతగట్టు లో జాతీయ జెండా మరియు బిఆర్ఎస్ పార్టీ జెండా నీ ఆవిష్కరించిన 65 డివిజన్ నాయకులు నద్దునూరి నాగరాజు,తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారికి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమం లో డివిజన్ నాయకులు నద్దునూరి ప్రసాద్, దామెర సాగర్, మార్క భాస్కర్,జనగాని రమేష్, కాయిత రఘువీర్ రెడ్డి, తంగళ్ళపల్లి కోటీశ్వర్, నద్దునూరి సంపత్, మారేడుగొండ నాగార్జున, తంగేళ్లపెల్లి కుమారస్వామి, చింత శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు

## నవాబుపేట్ మండల తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన బుచ్చయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 2 ( జనం రిపోర్టర్ ) : నవాబుపేట మండల్ తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన బుచ్చయ్యకు నవాబుపేట్ మండలమార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీతా సింగ్ కమిటీ డైరెక్టర్స్ కందాడ నరసింహారెడ్డి,చిట్టెపు రాజశేఖర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,చాకలి లింగం పూల బక్కెలు శాలువలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన అధికారిక వేడుకల్లో పలువురు ప్రముఖులు....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 02. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని , పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన అధికారిక వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద , పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష , పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు , రామగుండం నియోజకవర్గ



శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ , గ్రంథాలయ చైర్మన్, ఇతర ముఖ్య నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించారు."తెలంగాణ ఉద్యమం మన సమిష్టి శక్తిని, ప్రజల దృఢ సంకల్పాన్ని ప్రతిబింబించే ఉద్యమంగా చరిత్రలో నిలిచిపోతుంది," అని పేర్కొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,"ప్రభుత్వం ప్రతి పేద కుటుంబాన్ని అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా ఉంచుకొని సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. 'ఇందిరమ్మ ఇళ్లు' రాజీవ్ యువ వికాస్ పథకాల ద్వారా అర్హులైన వారికి రూ.4 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తోంది. అభివృద్ధి, అవకాశాలు గ్రామీణ స్థాయికి చేరేలా చర్యలు కొనసాగుతున్నాయి," అని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు విద్యార్థులు, సాంస్కృతిక బృందాలు, విశేష సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో జాతీయ గీతాలాపన, గౌరవ వందనం, అమరవీరులకు నివాళులు, తెలంగాణ గీతాలాపన, సాంస్కృతిక ప్రదర్శనలు, విద్యార్థుల ప్రదర్శనలు ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి.

## ఉత్తమ సేవలకు గుర్తింపు...

తెలంగాణ పోలీసు సేవా పతకంకు ఎంపికైన పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్ ని అభినందించిన సీపీ....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 02. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం మహోన్నత, సేవా పతకాలను ప్రకటించింది. ఇందులో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ డిసిపి పుల్ల కరుణాకర్ తెలంగాణ పోలీసు సేవ పతకం కు ఎంపిక కావడం జరిగింది. పెద్దపల్లి డీసీపీ సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈసందర్భంగా తెలంగాణ పోలీసు సేవా పతకంకు ఎంపికైన పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్ ని సీపీ అభినందించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ శాఖ లో అంకితభావంతో, నీతి నిజాయితీగా విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని తెలిపారు. ఉత్తమ సేవా పతకాలు అందుకున్న అధికారులు మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## నవాబుపేట్ మండల తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో

### తెలంగాణ రాష్ట్ర అవతరణ ఆవరణ దినోత్సవం ఉత్సవాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మండలతాసిల్దార్ బుచ్చయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 2 ( జనం రిపోర్టర్ ) : నవాబుపేట్ మండల కేంద్రంలో ని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవరణ దినోత్సవం సందర్భంగా జాతీయ పదాకాన్ని ఆవిష్కరించిన తాసిల్దార్ బుచ్చయ్య, ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఈ సంవత్సర కాలంలో అనేక ప్రతిష్టాపక అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలను అనుగుణంగా, గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు ప్రాధాన్యత ఇస్తూ సమగ్ర అభివృద్ధిని తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశ మరియు ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక,సామాజిక పరిపాలన రంగాలలో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ను రూపొందించినట్టు ఇటీవల జరిగిన నీటి అయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించినారు అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లో నాలుగు కీలక అంశాల్లో సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన ప్రపంచ స్థాయిలో ఇన్ఫ్రా డెవలప్మెంట్ లక్ష్యాలకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని ఈ లక్ష్యాలకు సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టిందని అన్నారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంటి మహాలక్ష్మి తాండ ఇస్తుందని అందుకే రాష్ట్రంలో కోటిమంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీలత, ఎస్సై అరుణ్ కుమార్, ఏపీఎం మంజుల, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ లేకుంటే తెలంగాణ లేదు



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : కెసిఆర్ లేని తెలంగాణను ఊహించుకోలేమని బీ ఆర్ ఎస్ ఆత్మకూర్ మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలను సోమవారం ఆత్మకూరు పట్టణంలోని టిఆర్ఎస్ జండా కట్ట వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ పట్టణ అధ్యక్షులు బీఆర్ఎస్ జండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల కల సహకారం చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బంగారు తెలంగాణ దిశగా రాష్ట్రాన్ని తీసుకెళ్లారని అన్నారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన మహనీయులుగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, కోటేష్, శ్రీనివాసులు, తోపాటు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గ్రామం జయగిరిలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రామ స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ వెంకటేశ్వర్లు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ): హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం జయగిరిలో జూన్ 2 ను పురస్కరించుకొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయగిరి గ్రామ పంచాయితీ దగ్గర గ్రామ కార్యదర్శి రవి గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ వేడుకలను ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ వెంకటేశ్వర్లు హాజరై ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగ ఫలితం ఈ తెలంగాణ రాష్ట్రం ఇలాంటి రాష్ట్రం మనకు ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలో అడుగు పెడుతున్న తరుణంలో అందరికి మేలులు జరగాలని కొత్త కొత్త ప్రణాళికలతో రాష్ట్రం అభివృద్ధి వైపు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలియజేస్తూ గ్రామ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవి గౌడ్, మాజీ ఎంపీటీసీ రేనుకుంట్ల పరమేశ్వరి అశోక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రామంచ ప్రభాకర్, ఉపాధ్యక్షులు కసరబోయిన సుభాష్, జె సంతోష్ గౌడ్, ఆర్ ప్రవీణ్, ఏ కుమార్, పి రాజ్ కుమార్,జి గట్టు స్వామి, జి సతీష్,టి సురేష్,టి రమేష్,కే మొగిలి,బి రాజ్ కుమార్, పి సాంబరాజు గౌడ్, ఏం రాజు గౌడ్, కే వెంకటేష్ గౌడ్, జె రమేష్ గౌడ్,పి పరమేశ్వర్ గౌడ్, ఆర్ జెండర్,పి రాజ్ కుమార్, వై రంజిత్ కుమార్, కారోబార్ శ్రీధర్, అంగన్ బడి టీచర్స్ సువర్ణ, విజయ, ఆశ వర్కర్స్ రమ, సిఏలు మమత, హాలియా, గ్రామ వివో గ్రూప్ సభ్యులు, గ్రామస్తులు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### జిల్లా ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతారానికి దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన జిల్లా అదనాపూర్ ఎస్పీ టీ. వి. హనుమంతరావు!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 2 ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు ఎస్పీ టి.వి. హనుమంత్ రావు పోలీసు



అధికారులు మరియు సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం, పోలీసు సిబ్బందిచే జాతీయ గీతాలాపన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు మరియు పోలీస్ సిబ్బంది అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. "తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా, అంకితభావంతో తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. ప్రజాస్వామ్య పరిరక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమైనది" అని ఆయన చెప్పారు. ప్రతి ఒక్క పోలీసు అధికారి మరియు సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, ప్రజారక్షణే ధ్యేయంగా, ప్రజాసేవయే లక్ష్యంగా పనిచేస్తూ వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి జానయ్య , వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , ఏఆర్ డిఎస్పి వీరేశ్, పలువురు ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు, డిపిఓ కార్యాలయ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులు, సిబ్బందికి రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు,

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.... -పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 02. సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ ల ప్రజలకు, కార్యాలయ అధికారులకు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భారతదేశంలో ఉన్న మిగతా రాష్ట్రాల కంటే తక్కువ సమయంలో అభివృద్ధి పథంలో నడుస్తోంది. సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని, తెలంగాణ అభివృద్ధిలో పోలీస్ శాఖ అన్ని స్థాయిలలో భాగస్వామ్యం అవుతూ శాంతిభద్రతల పరిరక్షణలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్క విషయంలో తెలంగాణ ముందంజలో ఉంది. ఇదే విధంగా భవిష్యత్తులో కష్టపడి పని చేసి ప్రజల సంక్షేమం పై దృష్టి పెట్టి పోలీస్ శాఖ తరపున సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ సేవలు అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మహిళ భద్రత అనేది



తెలంగాణ రాష్ట్రంలో మొదటి ప్రాధాన్యతలో ఉంది దానిలో భాగంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసులు నిరంతరం శాంతిభద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల రక్షణ కోసం శ్రమించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ ఎలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు లేకుండా తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యున్నత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా పేరు పొందినది అని తెలిపారు. మనం అమలు చేస్తున్న పద్ధతులను దేశంలోని ఇతర రాష్ట్రాల పోలీసులు వచ్చి పరిశీలించి వివరాలు తెలుసుకొని వెళ్లడం జరుగుతుంది. భరోసా సెంటర్ లు ఏర్పాటు చేసి బాధితులకి భరోసా, అండగా పోలీసులు ఉన్నారని నమ్మకం కల్పించడం, కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ ఏర్పడిన నుండి తెలంగాణ ప్రాంతంలో అసాంఘిక మావోయిస్టు మరియు టెర్రరిస్టు కదలికలు చర్యలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజల జీవన సాగించడం జరుగుతుంది. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఇన్ఫోర్స్మెంట్ వర్క్ నిర్వహించడం జరుగుతుంది. ప్రజలలో పోలీస్ పై ఒక మంచి భావన ఏర్పడింది. గంజాయి నిర్మూలనలో భాగంగా డ్రగ్ కంట్రోల్ టీమ్ లనీ ఏర్పాటు చేసి అక్రమ రవాణా, సరఫరా, సేవించడం పై పటిష్టమైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గంజాయి రహిత ప్రాంతంగా మార్చాలని ఉద్దేశంతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్లు నిర్వహిస్తున్నాం. భవిష్యత్తులో పోలీస్ వారికి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని భవిష్యత్తు రాష్ట్ర అభివృద్ధిలో పోలీస్ శాఖ ప్రత్యేకమైన స్థానం ఉండాలని సీపీ ఆకాంక్షించారు. 2024 సంవత్సరంలో గ్రూప్-1, గ్రూప్-సర్వీసుల పరీక్షల నిర్వహణలో సమర్ధవంతంగా నిర్వహించడానికి నిర్దేశించిన పరిపాలనా ప్రక్రియల అమలులో పోలీస్ నోడల్ అధికారిగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (టీజీపీఎస్సి), పరీక్షలకు పోలీస్ వైపు నుండి మొత్తం ఇన్ఛార్జ్గా అధికారులకు మార్గనిర్దేశం చేసిన పనితీరు ,విధులను గుర్తించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (టీజీపీఎస్సి), కమిషన్ ఛైర్మన్ ఇచ్చిన ప్రశంస పత్రం ను అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్ లకు , లకు సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, గోదావరిఖని రమేష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ప్రతాప్, సురేందర్, ఏవో శ్రీనివాస్, సిఐలు ఇన్స్పెక్టర్లు ఆర్ఐ లు, సూపరిండెంట్ లు ఆర్ఎస్ ఎస్ఐ లు,ఎస్సైలు సిపిఓ సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది ఏఆర్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

### రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు సాహు శనిగరపు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి.



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సాహు రాష్ట్ర ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారుతుందని అభివృద్ధి , సంక్షేమం రెండు జోడెద్దుల పరిగెడుతుందని సాహు కొనియాడారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా నీళ్లు, నిధులు, నియామకాల ఆకాంక్షలను నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని నిరుద్యోగులకు పెద్ద పీట వేస్తూ ప్రభుత్వ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకూ 65 వేల కి పైగా ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఆకాంక్షలకు అనుగుణంగా వారి ఆశయాలను నెరవేరుస్తుందని తెలిపారు. మన ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ ,విద్యా,వైద్యం , పారిశ్రామిక రంగం,సంక్షేమం, అభివృద్ధి అన్ని రంగాల్లో తెలంగాణ అమరవీరుల ఆశయాలను నెరవేరుస్తూ తల్లి సోనియా గాంధీ ఇచ్చిన ప్రత్యేక రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది అని సాహు పేర్కొన్నారు, ఆనాడు తెలంగాణ స్వరాష్ట్ర సాధనకోసం అలుపెరగని పోరాటం చేసిన తెలంగాణ తెచ్చిన ఉద్యమ నాయకులు పొన్నం ప్రభాకర్ అని సాహు అన్నారు, మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన, అలుపెరగని వీరుడు పోరాట యోధుడు పేదల పక్షపాతి నిష్కల్మషమైన నాయకుడు, సహచర ఎంపీలు పెప్పర్ స్ప్రే తో దాడి చేసి ఊపిరి ఆడకుండా చేసిన కూడా, ప్రాణాలకు తెగించి పార్లమెంటు సెంట్రల్ హాల్లో తెలంగాణ బిల్లు పాస్ చేయించిన ఒకే ఒక్క నాయకుడు పొన్నం ప్రభాకర్ గారి పోరాటం అజరామరం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ను అడ్డుకుంటే అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి హెలికాప్టర్ ను గాల్లోనే పేల్చేస్తానని శపథం చేసి, తెలంగాణ ఉద్యమకారులకు కొండంత ఊపిరి అందిచిన దమ్మున్న నాయకుడు పొన్నం ప్రభాకర్ అని సాహు కొనియాడారు. ఈ కార్యక్రమం లో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గొడిశాల వినయ్ గౌడ్,ఎల్కతుర్తి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యువరాజ్, మండల నాయకులు ప్రదీప్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు నితిన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### తక్షణమే రైతు సమస్యలను పరిష్కరించాలి సిపిఎం



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం రామారావు ప్రజాశక్తి - పెదకాకాని మండలంలో రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం రామారావు డిమాండ్ చేశారు.రైతుల సమస్యలపై పాశం రామారావు సోమవారం పెదకాకాని తహసిల్దార్ పి.కృష్ణకాంత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఏ పంటకు గిట్టుబాటు ధర అందలేదని అదేవిధంగా మార్కెట్లో ధరలు చూస్తే ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు.దళారుల చేతిలో రైతులు దగా పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.భూమిని నమ్ముకున్న రైతులు సేద్యం చేసి గిట్టుబాటు ధర లేక అప్పుల పాలై బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అన్నదాత సుఖీభవ ప్రతి కౌలు రైతుకు, రైతుకు ఇవ్వాలని కౌలు చట్టంలో సమూలమైన మార్పులు చేసి యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డును ఇచ్చి పంట భూములు మంజూరు చేయాలన్నారు.దేవాదాయ భూముల కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి పంట రుణాలు ఇవ్వాలన్నారు.రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కనీస మాత్రం ధర కల్పించి నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు వెంటనేబకాయిలు చెల్లించి వారి పని దినాలు సంవత్సరానికి ?200 రోజులు తగ్గకుండా కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలన్నారు.పెదకాకాని గొల్లమూడి మధ్య ఉన్న గుంటూరు ఛానల్ గేట్లు విరిగిపోవడంతో మీరు వృధాగా పోతూ రైతులు పంటలు వేసుకునే పరిస్థితి కనిపించడం లేదన్నారు.వాటి మరమ్మతులకు తక్షణమే చర్యలు చేపట్టాలని తాసిల్దార్ కృష్ణకాంత్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు ఎస్. నీలాంబరం,బి.బాబురావు, కె. సత్యనారాయణ, వి.శివయ్య, కె.రంగారెడ్డి రైతులు పాల్గొన్నారు.

### నవాబు పేట్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంవద్ద



( జనం రిపోర్టర్ ) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం వెంకటయ్య మాట్లాడుతు ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై పని చేయాలన్నారు. ఈ యువ రాష్ట్రం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, ఆర్థిక మరియు సాంకేతిక అభివృద్ధి తాలూకు శక్తివంతమైన ఆధునిక పర్యావరణ వ్యవస్థను కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతి, శ్రేయస్సు మార్గంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,మీనాపల్లి శివప్రసాద్, రాష్ట్రయువజన సంఘం జనరల్ సెక్రెటరీ గణపురం ప్రసాద్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, కొండల్ యాదవ్, మండల యువజన సంఘం అధ్యక్షుడు తలారి శేఖర్, గుండాల శ్రీనివాస్ రెడ్డి, ఎత్రాజ్పల్లి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, నాగిరెడ్డిపల్లి వెంకటేష్, యావపూర్ లక్ష్మణ్, కడిచేర్ల మల్కయ్య, మీనా పల్లి కలాం సంగమేష్, దాతాపూర్ బాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అత్తాపూర్ యాదగిరి, ఫుల్ మామిడి దాన నర్సింలు, గోపాల్ రెడ్డి, ముబారక్పూర్ సంజీవరెడ్డి , ప్రభాకర్ రెడ్డి, యావపూర్ అశోక్,మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### నేటి నుండి మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులు తహసిల్దార్ రవికుమార్

అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : నేటి నుండి అమరచింత మండలంలోని అన్ని గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి గ్రామంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు రెవిన్యూ భూభారతి సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు తమ భూ సమస్యలపై ఎలాంటి అనుమానాలు ఉన్న ఈ సదస్సులో నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి గ్రామంలో ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని రైతులు, ప్రజలు సహకరించాలని రవికుమార్ కోరారు.

### రామగుండం ఎన్టిపిసి తెలంగాణ నిర్మాణ దినోత్సవాన్ని దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా జరుపుకున్నారు..






రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం ఎన్టిపిసి లో గర్వంగా తెలంగాణ నిర్మాణ దినోత్సవాన్ని 2 జూన్ 2025న. చాలా ఉత్సాహంతో, రాష్ట్రంలోని గొప్ప చరిత్ర, సంస్కృతి, ప్రజలు చేసిన త్యాగాల పట్ల లోతైన గౌరవంతో జరుపుకున్నారు. ఈ సంఘటన జెండా ఎగుర వేడుకతో ప్రారంభమైంది, తెలంగాణ యొక్క అహంకారం, స్ఫూర్తికి ప్రతీక, తెలంగాణ రాష్ట్ర గీతం (తెలంగాణ గీత్) యొక్క మనోహరమైన ప్రదర్శన, వాతావరణాన్ని ఐక్యత, సాంస్కృతిక గుర్తింపు యొక్క లోతైన భావనతో నింపింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి, చందన్ కుమార్ సమంతా తెలంగాణలో జరుగుతున్న విపరీతమైన అభివృద్ధిని ఎత్తిచూపారు, దీనిని అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక కేంద్రంగా పేర్కొంది, ఈ పురోగతికి ఎన్టిపిసి రామగుండం గణనీయమైన సహకారి. అతను రాష్ట్రం ఏర్పడటానికి వారి జీవితాలను త్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు, తెలంగాణ యొక్క శక్తివంతమైన సంస్కృతి, వారసత్వం దేశాన్ని మొత్తంగా సుసంపన్నం చేస్తాయని వివరించారు సెంట్రల్ ఎన్బిసి సభ్యుడు బాబర్ సలీం పాషా, రాష్ట్ర ఉద్యమంలో ఎదుర్కొంటున్న పోరాటాలు, సవాళ్ళపై హృదయపూర్వక అంతర్దృష్టులను పంచుకున్నారు. అతను ఒక ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ప్రజల కనికరంలేని ప్రయత్నాలు, అచంచలమైన ఆత్మ గురించి మాట్లాడారు, ఈ గర్వించదగిన సందర్భంలో అందరికీ తన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అలోక్ కుమార్ త్రిపాఠి, జిఎం (ఓ అండ్ ఎం), రామగుండం సహా పలువురు సీనియర్ అధికారులు దీనిని స్వీకరించారు, ప్రసంగించారుబీ ముకుల్ రాయ్, జిఎం (ఓ అండ్ ఎం), తెలంగాణ కె.సి. సిధ్య రాయ్, జిఎం (ఆపరేషన్స్), బిజోయ్ కుమార్ సిక్దార్, యూనియన్ ప్రతినిధులు, అసోసియేషన్ సభ్యులు. తెలంగాణ సృష్టి కోసం తమ జీవితాలను అర్పించిన అమరవీరుల యొక్క గంభీరమైన జ్ఞాపకార్థం రెండు నిమిషాల నిశ్శబ్దం గమనించబడింది, ఐక్యత, త్యాగం, అహంకారం యొక్క విలువలను బలోపేతం చేస్తుంది. ఈ కార్యక్రమం బెలూన్ల విడుదలతో ముగిసింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, యూనియన్, అసోసియేషన్లు, స్థానిక సంస్థల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమం తెలంగాణ యొక్క శాశ్వత స్ఫూర్తికి, ఈ ప్రాంతంలోని సాంస్కృతిక, చారిత్రక మైలురాళ్లను జరుపుకోవడానికి ఎన్టిపిసి రామగుండం యొక్క నిబద్ధతకు నివాళి...

### అమరచింతలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ ఆవిర్భావ వేడుకలను అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని పాత బస్టాండ్ లో బీఆర్ఎస్ జండా కట్ట వద్ద ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్ బీఆర్ఎస్ జండాను మండల అధ్యక్షులు ముదిరాజ్ రమేష్ ఎగురవేశారు. అనంతరం ప్రజల ఉద్దేశించి ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. పదేండ్ల కెసిఆర్ పరిపాలనలో ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి పైనే దృష్టి పెట్టారని కొనియాడారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించిన వీరుడుగా ఆయనను అభివర్ణించారు.. కెసిఆర్ లేని తెలంగాణను ఊహించుకోలేమని నాయకులు అభిప్రాయపడ్డారు. మరో మూడేళ్ల కాలంలో మళ్లీ టిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎస్సే రాజు వైస్ చైర్మన్ నాగభూషణం గౌడ్, అబ్రహం, లెనిన్ తోకలి రమేష్ నాయుడు, జింక రవి, షంషేర్, కలాం పాషా, సత్యనారాయణ, కోరి శ్రీనివాసులతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
మంగళవారం -03-జూన్-2025

# ప్రజా సంక్షేమ కోసం ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 2 ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ సభాపతి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేసి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఈ సంవత్సరన్నర కాలంలో అనేక ప్రతిష్టాత్మక అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృద్ధిని సాధిస్తూ తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుంది అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశం మరియు ప్రపంచ స్థాయిలో అగ్ర స్థానంలో నిలిపేందుకు తెలంగాణ రైజింగ్-2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాలలో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారన్నారు.తెలంగాణ రైజింగ్-2047 విజన్ లో నాలుగు కీలక అంశాల్లో సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యం ఇవడం జరిగిందని, ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది.ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందిని, అందుకే రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఆయన తెలిపారు.సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళల సరత్వోముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలూ తీసుకొంటోందని , మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేందుకు ప్రభుత్వం 'ఇందిరా మహిళా శక్తి మిషన్' పాలసీని ఆవిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని కోటి మంది స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని, వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రాష్ట్రంలో 21వేల కోట్ల రూపాయలకు పైగా వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిందని, మన జిల్లాలో ఇప్పటి వరకు 20 కోట్ల 37 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మొదటిగా మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం వల్ల రాష్ట్రంలో మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికైనా, ఎన్నిసార్లయినా ఉచితంగా ప్రయాణించడం ద్వారా కోట్లాది రూపాయలు ఆదా చేయగలుగుతున్నారని ఆయన అన్నారు.మన జిల్లాలో ఉచిత ప్రయాణం ద్వారా 3 కోట్ల 19 లక్షల రూపాయలను మహిళలు ఆదా చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు.మహాలక్ష్మి పథకం కింద గృహిణులకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయడం జరుగుతోంది. ఈ పథకం వల్ల రాష్ట్రంలో 43 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు.మన జిల్లాలో 1 లక్ష 19 వేల 735 కుటుంబాలకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు.గృహజ్యోతి పథకం కింద రాష్ట్రంలోని నిరుపేదలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని ఈ పథకం కింద రాష్ట్రంలో 50 లక్షల కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయని, ఈ పథకానికి సబ్సిడీ కింద 2024 మార్చి నుంచి ఏప్రిల్ 2025 వరకూ ప్రభుత్వం 2 వేల 115 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. మన జిల్లాలో 9 కోట్ల 8 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో ఏ ఒక్కరూ సొంత ఇల్లు లేనివారు ఉండరాదన్న లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని అమలు పరుస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాలలోని చెంచులకు 10 వేల గృహాలు కేటాయించి, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే పలు గృహాల నిర్మాణం కొనసాగుతున్నాయన్నారు. కొంత మందికి తొలిదశ చెల్లిపులు కూడా చేశారు. నిర్మాణ దశలను బట్టి మే 20వ తేదీ వరకూ రాష్ట్రంలో 5364 ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులకు 53 కోట్ల 64 లక్షల రూపాయలను నేరుగా వారి ఖాతాలలో జమ అయ్యాయన్నారు. కేటాయించిన గృహాలలో 20,104 ఇళ్ళ నిర్మాణం ప్రారంభయిందని, మన జిల్లాలో ఇప్పటి వరకు 5 వేల 2 వందల 14 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. నిర్మాణ దశలను బట్టి ఇప్పటి వరకు 92 లక్షల రూపాయలను లబ్దిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు.అదే విధంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు, మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టారని, శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించింది. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించాం. ఇందులో 150 బస్సులు ఇప్పటికే అందజేయటం జరిగిందని తెలిపారు.అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో రాష్ట్రంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేసి 20 వేల 617 కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది.మన జిల్లాలో 1 లక్ష 358 రైతులకు 849 కోట్ల రూపాయలు రుణమాఫీ చేశాం.రైతుభరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని, రైతు భరోసా కింద రాష్ట్రంలో రైతులకు చెల్లించవలసిన 7,500 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలో జమచేశామని, మన జిల్లాలో 2 లక్షల 26 వేల 253 మంది రైతులకు 213 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమచేశామని ఆయన తెలిపారు.సన్న రకం వరి ధాన్యం సాగుకు రైతులను ప్రోత్సహించేందుకు సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ను అందిస్తున్నామని దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం చేకూరడంతో పాటు, రాష్ట్రంలో సన్నధాన్యం దిగుబడి కూడా భారీగా పెరిగిందదని తెలిపారు. రాష్ట్రంలో మే 15వ తేదీనాటికి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని,మన జిల్లాలో 64 వేల 437 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 104 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసాము. సన్న ధాన్యానికి బోనస్ గా ఎకరానికి 500 రూపాయల చొప్పున 49,680 క్వింటాలకు గాను 2 కోట్ల 48 లక్షల రూపాయలు రైతుల ఖాతాలలో జమచేయడం జరుగుతుందని తెలిపారు.వ్యవసాయ రంగంలో కీలకంగా మారిన భూమి లేని వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' ద్వారా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. మన జిల్లాలో 19 వేల 888 లబ్ధి దారులకు మొదటి విడతగా 11 కోట్ల 93 లక్షల రూపాయలను వారి ఖాతాలో జమ చేసామని తెలిపారు.సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సయితం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తోంది. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని పారదర్శకంగా కులగణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని ఆయన తెలిపారు.యువతకు ఉపాధి, ఉద్యోగాలు ఈ రాష్ట్ర యువతే ప్రజా ప్రభుత్వ నిజమైన నిర్మాతలని వారి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ, యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది అధికారంలోకి వచ్చిన కేవలం 16 మాసాల కాలంలోనే రాష్ట్రంలో 60 వేల మందికి పైగా ఉద్యోగ నుయామక పత్రాలు అంత చేయడం జరిగింది అన్నారు. డీఎస్సీ ప్రకటించి 10 వేల మందికిపైగా ఉపాధ్యాయులను నియమించడం జరిగిందన్నారు. వైద్యరంగంలో, పోలీస్ శాఖలో నీటిపారుదల రంగంలో, సింగరేణి కాలరీస్ లో, ఇలా వివిధ రంగాలలో ఖాళీలను భర్తీచేస్తూ వస్తుందని, ఉద్యోగ వయో పరిమితిని కూడా సడలించింది.మన జిల్లాలో 1, 603 ఉద్యోగ నియామకాలు పొందినారు.సర్వీస్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను ప్రోత్సహించేందుకు 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద సివిల్ సర్వీస్ పరీక్షలకు హాజరయ్యే వారికి ఆర్థికి ఇబ్బందులు లేకుండా ఒక్కొక్కరికీ లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఈ విధంగా ఆర్థిక సహాయం పొందిన కొందరు అభ్యర్థులు ఇటీవల జరిగిన పరీక్షలలో ఉత్తీర్ణులు కావటం చాలా ఆనందం ఉందన్నారు. రాష్ట్రంలో 3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ప్రయివేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టించడం జరిగిందన్నారు. రాజీవ్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ చదివే వారికి ఆర్థిక సహాయం చేస్తుందని, తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీ స్టేట్ గా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టిందని, 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ప్రతీ నియోజక వర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టి రాష్ట్రంలో 58 పాఠశాలల నిర్మాణం చేపట్టారు.మన జిల్లాలోని వికారాబాద్, పరిగి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు అయినది, మరియు రూ.200 కోట్లతో భవనాల నిర్మాణం చేపట్టుటకు నిధులు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించామని, అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాలలో పర్యటించి బారీగా పెట్టుబడులు సాధించామన్నారు.హైదరాబాద్ వేదికగా పలు గ్లోబల్ ఈవెంట్లు చేపట్టి ప్రపంచ సుందరి పోటీలన విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు.






రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు హెచ్చిస్తూ నిర్ణయం తీసుకుని దీంతోపాటుగా తీవ్రమైన అనారోగ్యాలు నయం చేయడానికి, అవసరమైన శస్త్ర చికిత్సలు, ప్రత్యేక చికిత్సలు అందించడానికి వీలుగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద కొత్తగా 163 మెడికల్ ప్రోసీజర్లను చేర్చారు.మన జిల్లాలో 15 వేల 188 మందికి శస్త్ర చికిత్సలు అందించగా ఇందుకు గాను 41 కోట్ల 65 లక్షల రూపాయలు ఖర్చు చేసామని తెలిపారు.భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి-2025 చట్టాన్ని తీసుకువచ్చని, భూ హక్కుల రికార్డులను పక్కాగా నిర్వహించడానికి, భూ యజమానులకు భరోసా కల్పించడానికి , తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూ భారతి చట్టాన్ని ఆదర్శవంతంగా తీసుకువచ్చామన్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా పైలట్ ప్రాజెక్ట్ గా అమలు పరుస్తున్నామని ఆయన అన్నారు.జూన్ 3 నుండి నుండి మిగతా అన్ని మండలాలలో జరిగే రెవిన్యూ సదస్సులను జిల్లా రైతాంగం విజయవంతంగా వినియోగించుకొని వారి భూ సమస్యలను పరిష్కరించుకుంటారని ఆశిస్తున్నానని, మన జిల్లాలో ఈ చట్టాని ప్రయోగాత్మకంగా అమలు చేయడానికి ధారూర్ మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేయడమైనది. పైలట్ ప్రాజెక్ట్ భాగంగా మూడు విచారణ బృందాలను ఏర్పాటు చేసి, గ్రామాన ప్రత్యేకంగా రెవిన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుండి (579) దరఖాస్తులను స్వీకరించనైనది. ఈ సదస్సుల ద్వార రైతులు తమ భూమి ప్రత్రాలు, సమస్యలు, పేరు మార్పులు మరియు హక్కుల గుర్తింపుకు సంభందించిన అంశాలను సమర్పించడానికి అవకాశం కల్పించ బడింది. స్వీకరించిన దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.అర్హులైన పేదలందరికీ గౌరవప్రదమైన జీవితాన్ని అందించే ఉద్దేశ్యంతో చేపట్టిన చేయూత పెన్షన్లలో భాగంగా మన జిల్లాలో 1,07,525 మంది లబ్ధిదారులకు ప్రతి నెల రూ.26 కోట్ల 22 లక్షలు చెల్లించబడుచున్నాయనీ, ఈ కార్యక్రమము ద్వారా వృద్ధులు, వితంతు, కల్లుగీత, బీడీ, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు మరియు ఫైలేరియా, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు లబ్ధి పొందుతున్నారని ఆయన అన్నారు.కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ పథకం కింద మన జిల్లాలో 2024-25 సంవత్సరంలో 4 వేల 738 మంది లబ్దిదారులకు 47 కోట్ల 43 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.బి.సి., ఎస్సి, ఎస్టి, మైనారిటీ సంక్షేమ మరియు గురుకులాల్లో చదివే విద్యార్థులకు గత అక్టోబర్, 2024 నుండి కాస్మోటిక్ చార్జీలను 200 శాతం మరియు డైట్ చార్జీలను 40 శాతం పెంచడం జరిగిందన్నారు.మన జిల్లాలో శాంతి భద్రతల విషయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జిల్లాలో నేరాల నియంత్రణే లక్ష్యంగా, ఏదైనా నేరం జరిగిన వెంటనే ఛేధించాలనే దృక్పథంతో ప్రజలలో సిసిటివిల పైన అవగాహన పెంచి, జిల్లాలోని ముఖ్యమైన కూడళ్ళు, సున్నితమైన ప్రదేశాలు, వ్యాపార సముదాయాలు మొదలగు చోట్ల జిల్లా వ్యాప్తంగా 'నేను సైతం' ద్వారా 6,941 సిసి టివిలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా జిల్లాలో పలు ముఖ్యమైన కేసులు చేధించడం జరిగిందని జిల్లా నందు మహిళలు, విద్యార్థుల రక్షణ కొరకు షీ టీమ్ బృందాలను సబ్ డివిజన్ల వారిగా ఏర్పాటు చేయడము జరిగినదని ఆయన తెలిపారు.ఎవరైన పోకిరీలు మహిళలను వేధించినట్లు అయితే 100 నంబరుకు డయలు చేసి సమాచారము అందించాలని అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమం అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే కార్యక్రమాలను సభాపతి తిలకించారు. అదేవిధంగా అమర వీరుల కుటుంబాలను సన్మానించారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖల నిర్వహించిన ప్రదర్శన స్టాళ్లను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి వీక్షించారు.ముందుగా వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద జిల్లా అధికారులు, ప్రజాప్రతినిదులతో కలిసి రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ ఘనంగా నివాళులర్పించారుతెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకల్లో శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా అదనపు ఎస్పీ హనుమంతరావు, ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పారదర్శతకు నిదర్శనం రేషన్ షాపులు: కందుల వేణు వర్ధన్



పొన్నూరు జూన్ 2. జనం రిపోర్టర్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ షాప్ పునః ప్రారంభం చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ సోమవారం తెనాలి పట్టణ చంద్రబాబు నాయుడు కాలనీ నందు రేషన్ డిపో 56,59 పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు లబ్దిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, అన్ని నిత్యావసర సరుకులు లబ్ధిదారులకు అందేలా చూడాలని సూచించారు. వికలాంగులకు వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులు పంపిణీ చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు పంపిణీ చేయాలని ఎటువంటి అక్రమాలు జరగకుండా చూసుకోవాలని రేషన్ డీలర్ కు ఆదేశించారు. సాంకేతిక సమస్య వచ్చినప్పుడు లబ్ధిదారులు రేషన్ డీలర్ కి సహకరించాలని వారిని కోరారు.రేషన్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా చేయాలనే దృష్టితో తీసుకున్న ఈ చర్యలు ప్రజల జీవనోపాధికి ఊతమిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తోకా వాసు, గంట రవి కిరణ్,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు పోదిలి నాగరాజు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా రజక సంఘం వార్షికోత్సవ వేడుకలు



పెగడపల్లి,(జనం రిపోర్టర్) :పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలోని శ్రీ రామ రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘం మూడేళ్లు పూర్తి చేసుకొని నాలుగవ ఏడాదిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు రాగళ్ల గంగయ్య లింగంపల్లి జనార్ధన్ రాగల్ల గంగారం అధ్యక్షులు రాగల్ల కుమార్ ప్రధాన కార్యదర్శి రాగల్ల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు లింగంపల్లి స్వామి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## : శరవేగంగా అభివృద్ధి పనులు



పొన్నూరు మే 2 జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో సోమవారం జి బి సి రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఆర్ అండ్ బి డి గోగినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పట్టణ పరిధిలో 2.50 కిలోమీటర్లు పనులను రూ.5కోట్లు ప్రత్యేక నిధులతో చేపట్టినట్లు డిఈ తెలిపారు. నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్ లో అకిరా నందన్ హవా



రామడుగు,(జనం రిపోర్టర్) :జేఈఈ అడ్వాన్సు2025 ఫలితాలను జోసా ఆదివారం అర్ధరాత్రి ప్రకటించింది.. ఈ ఫలితాలలో రామడుగు మండల ఏపీవోగా పనిచేస్తున్న దర్శనాల రాధ భువనచంద్ర దంపతుల కుమారుడు దర్శనాల అకిరా నందన్ ఎస్సీ కేటగిరీలో 416, సిఆర్ఎల్ 15043 ర్యాంకు సాధించారు.. అకిరా నందన్ గత ఏడాదిలో ఇంటర్ పూర్తి చేసి అడ్వాన్స్ మెయిన్స్ 2024 లో అనుకున్న ర్యాంకు సాధించకపోయిన మళ్లీ ఏడాది పాటు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ కోచింగ్ సెంటర్లో శిక్షణ తీసుకొని గురువారం ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్ లో 416 కేటగిరి ర్యాంకు సాధించాడు.. గత ఏడాది అనుకున్న ర్యాంకు రాకపోయినప్పటికీ నిరాశ చెందకుండా పట్టు వదలని విక్రమార్కుల అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు.. మరి ఈ ర్యాంకు సాధించిన అకిరా నందన్ ను మనము అభినందిద్దాం.

## ప్రభుత్వ కార్యాలయాలపై రెపరెపలాడిన మువ్వన్నెల జెండా






అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :తెలంగాణ ఆవిర్భావ వేడుకలు అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో సోమవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాల పైన జాతీయ జెండా రెపరెపలాడింది. పట్టణంలోని తహసిల్దార్, మునిసిపాలిటీ ఎంపీడీవో పోలీస్ స్టేషన్ వ్యవసాయ కార్యాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రవికుమార్ రవిబాబు చెన్నమ్మ ఎస్సై సురేష్ కృష్ణవేణి అరవింద్ జాతీయ జెండాను ఎగురవేశారు. సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలని వారు కోరారు. ఆవిర్భావ వేడుకలకు పట్టణంలోని పుర ప్రముఖులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు హాజరయ్యారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గోన్న, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్.....







రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:జూన్ 02. తెలంగాణను దేశంలో అగ్ర స్థానంలో నిలిపేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ రూపకల్పన చేసి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. సోమవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి , అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుంది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీని ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 139 కోట్ల 40 లక్షల రూపాయలను ఆదా అయ్యాయని పేర్కొన్నారు. నాటి నాటికి పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరల భారం మహిళలపై పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుంది, మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 17 వేల 856 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడి పై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 14 కోట్ల 3 లక్షల రూపాయలు సబ్సిడీ సోమ్ము జమ చేశామని మహిళా కమిషన్ చైర్ పర్సన్ పేర్కొన్నారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుంది మన జిల్లాలో విద్యుత్ పంపిణీ సంస్థలకు 74 కోట్ల 23 లక్షల రూపాయలను గృహ జ్యోతి క్రింద చెల్లించి 1,31,187 కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా సంఘాల చే 27 స్టిచ్చింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టిస్తున్నామని , 4 క్యాంటీన్, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్ లెట్ లు ఏర్పాటు చేశామని, రెండు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన వంటి వివిధ కార్యక్రమాల అమలకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత కల్పించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని, యాసంగి సీజన్ నుంచి పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి పెద్దపల్లి జిల్లాలో 1,21,698 మంది రైతుల ఖాతాలో 88 కోట్ల 86 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని మహిళా కమీషన్ చైర్ పర్సన్ అన్నారు.మార్చ్ ఏప్రిల్ నెలలో కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన 3556 ఎకరాలకు పదివేల చొప్పున పరిహారం జమ చేయడం జరిగిందని అన్నారు. యాసంగి సీజన్ లో 50 వేల 108 మంది రైతుల వద్ద నుండి రూ.812 కోట్ల విలువ గల 3 లక్షల 51 వేల 616 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటలలోగా చెల్లింపులు చేసామని, సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని, జిల్లాలో ఆయిల్ పామ్ పంటను 2923 ఎకరాలలో సాగు చేస్తున్న 1104 మంది రైతులకు కోటి 85 లక్షల సబ్సిడీ అందించామని అన్నారు.రామగుండం నగర కార్పొరేషన్




పరిధిలో గత సంవత్సరం 58 కోట్ల 43 లక్షలు, పెద్దపల్లి పట్టణంలో 10 కోట్ల విలువ గల అభివృద్ధి పనులను పూర్తి చేశామని, చందంపల్లి రాంపల్లి వద్ద నిర్మించిన డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక సదుపాయాల కల్పన పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని అన్నారు. రాజీవ్ ఆరొగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి 163 కొత్త వ్యాధులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తెచ్చామని , జిల్లాలో 24 వేల 285 మంది రోగులకు 57 కోట్ల 84 లక్షల రూపాయల విలువ గల క్షత్రియ చికిత్సలను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా నిర్వహించాం. పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రిలో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ క్లిష్టమైన సర్జరీ లను విజయవంతంగా నిర్వహిస్తున్నాం, నూతనంగా డిస్ట్రిక్ట్ కేంద్రం ఏర్పాటు చేసి 31 మంది పసిపిల్లలకు గుండె శాస్త్ర చికిత్సలను ఉచితంగా పూర్తి చేశామని, నూతనంగా సైకాలజిస్ట్ డెంటల్ ఆడియో లాజిస్టిక్ కంటి చత్రపతి సంబంధించిన విభాగాలను ప్రారంభించి మెరుగైన సేవలు అందిస్తున్నామని, 2డి ఏకో సేవలు ప్రారంభించామని, 20 పడక లతో నవజాత శిశువుల కోసం ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసినట్లు మహిళా కమిషన్ చైర్ పర్సన్ తెలిపారు. భావితరాల మెరుగైన భవిష్యత్తుకు మంచి విద్యే పునాది. మన జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 15 కోట్ల 81 లక్షలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తి చేశామని, రాబోయే విద్యా సంవత్సరంలో ఏఐ టూల్స్ , ఐ.ఎఫ్.పి ప్యానల్స్ ద్వారా విద్యార్థులకు బోధించుటకు జిల్లాలోని 2724 మంది ఉపాధ్యాయులకు శిక్షణ అందించామని, వేసవి కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో సమ్మర్ క్యాంపులు నిర్వహించి, 3500 పైగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగేందుకు కృషి చేశామని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో సౌకర్యాలను కల్పిస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం సమీకృత రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ మెంట్ క్రింద ప్రస్తుతం సంవత్సరం జిల్లాలోని 3,549 మంది ఎస్సీ విద్యార్థులకు 3 కోట్ల 6 లక్షల రూపాయలు, 310 మంది ఎస్టీ విద్యార్థులకు 85 లక్షలు, 21,882 మంది బీసీ, ఈబీసీ విద్యార్థులకు 31 కోట్ల 98 లక్షలకు పైగా నిధులను విడుదల చేశామని అన్నారు.నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి యూనిట్లు పంపిణీ చేసేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టామని అన్నారు. గత ఏడాది 611 మందికి ఉపాధి కల్పిస్తూ జిల్లాలో 41 కోట్ల పెట్టుబడితో 53 వ్యాపార యూనిట్ లకు అనుమతులు మంజూరు చేసామని, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద 3 కోట్ల రూపాయల సబ్సిడీతో 51 యూనిట్ లను మంజూరు చేశామని, టీ - ప్రైడ్, టీ - ఐడియా క్రింద 84 సేవా రంగ, తయారీ రంగ పరిశ్రమలకు 7 కోట్ల 68 లక్షల సబ్సిడీ రిలీజ్ చేసిందని అన్నారు. అనంతరం ముఖ్య అతిథి జిల్లాలో రైతులకు దయచేసి వరి వంగడాలను ( విత్తనాలను) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మహిళ కమిషన్ రాష్ట్ర సభ్యురాలు కటారి రేవతి రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, డి.వేణు, డి.సి.పి. కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా గోదావరిఖని లోని అలంకరణ కు నోచుకోని తెలంగాణ అమరవీరుల స్థూపం.......



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:జూన్ 02.సోమవారం 11వ. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గోదావరిఖని చౌరస్తాలో రామగుండం బిజెపి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అలాగే అమరవీరుల స్థూపానికి పుష్పగుచ్ఛం సమర్పించి నివాళు లర్పించడం జరిగింది. అలాగే బీజేపీ పార్టీ ఆఫీస్ లో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. చౌరస్తలో జరిగిన కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు లావణ్య జెండాను ఆవిష్కరించారు, బిజెపి పార్టీ ఆఫీస్ కార్యాలయంలో పెద్దపెల్లి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పెద్దపల్లి రవీందర్ జండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమారపు లావణ్య మాట్లాడుతూ, రామగుండం చౌరస్తాలో ఉన్న అమరవీరుల స్థూపానికి స్థానిక కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి శుభ్రత చేయలేదు, కనీసం పూల మాలకూడ సమర్పించలేదు, ఎలాంటి అలంకరణను చేయలేదు. దీనిని భారతీయ జనతా పార్టీ నుండి తవ్రంగా ఖండిస్తున్నాం. అమరుల త్యాగాల వల్లనే ఈరోజు తెలంగాణ రావడం జరిగింది. అలాంటి అమరుల త్యాగాలకు గుర్తుగా మన నిర్మించుకున్న అమరుల స్థూపానికి ఎలాంటి అలంకరణ చేయకపోవడం ఇది చాలా విచారకరం, కాంగ్రెస్ ప్రభుత్వం అమరుల త్యాగాలను గుర్తించడం లేదు అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడం లేదు, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నది వెంటనే తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లు అమలు చేయాలి అని సోమవరపు లావణ్య మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ కార్యదర్శి మహవాది రామన్న, సోమరుపు అరుణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ దాసరిశ్రీనివాస్, సీత కారి చంద్రశేఖర్ తిలక్, మాజీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ స్వామి, సాగి కిషన్ రావు, సునీల్ పటేల్, రాజు రామ్మోహన్ ,అడ్వొకేట్ అరె మధు, అడ్వకేట్ సురేష్, కుమార్ స్వామి ,కోమల స్వామి, సతీష్ ,లక్ష్మణ్ రావు, వీరయ్య తదితరులు పాలుగోన్నారు.

## బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకుందాం.



గుంటూరు((జనం రిపోర్టర్) :గుంటూరు నగరంలో బక్రీద్ పండుగ సహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని, నగరపాలక సంస్థకు ముస్లిం మత పెద్దలు సహకరించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర గారు, కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారు కోరారు. సోమవారం నగర పాలక సంస్థలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ నెల 7న జరగబోయే బక్రీద్ పండుగ నిర్వహణ పై ముస్లిం, హిందూ మత పెద్దలు, గో సంరక్షణ సమితి సభ్యులు, పశు సంవర్ధక శాఖ, నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ గారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి మతవిశ్వాసాలను గౌరవిస్తూ, బక్రిద్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకుందాం అన్నారు. హిందూ ముస్లిం ల ఐక్యతకు గుంటూరు నగరం ఆదర్శంగా ఉంటుందన్నారు. రోడ్ల పై ఆవులను సంరక్షించడానికి త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలో ఎక్కడైనా గోవధ జరిగితే జియంసి కాల్ సెంటర్ కు లేదా ప్రత్యేక బృందాలకు తెలియచేయాలన్నారు. కమిషనర్ గారు మాట్లాడుతూ అనధికార జంతు వధ నిషేదమని, నగర పాలక సంస్థ ఏర్పాటు చేసే తాత్కాలిక జంతు వధశాలను వినియోగించుకోవాలన్నారు. గోవధ నిరోధక చట్టం 1977 మరియు పశు సంరక్షణ చట్టం సెక్షన్ 05 ప్రకారం రాష్ట్రంలో మగ లేదా ఆడ అయినటువంటి ఆవు, దూడలను, చూడి పశువులను, 3 నెలల్లోపు దూడలు కల్గిన పశువులను ఎట్టి పరిస్థితిలలోను వధించరాదు అని స్పష్టం చేశారు. కనుక ప్రతి ఒక్కరూ సహకరించాలని, మసీదుల్లో ముస్లిం పెద్దలు గోవధ నిషేధము, పండుగ నిర్వహణపై సూచనలు చేయాలన్నారు. జిఎంసి పరిధిలో జిఎంసి ప్రజారోగ్య అధికారులు, ఇతర శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. త్వరలో అన్ని సౌకర్యాలతో నగరంలో ఆధునిక జంతువధ శాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ పండుగ చేసుకొనే విధానం పై సూచనలతో రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. హిందూ సంఘాల ప్రతినిధులు గోవధ జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ముస్లిం మత పెద్దలు గోవధ జరగకుండా పండుగ శాంతియుత వాతావరణంలో చేసుకొనేలా మసీదుల ద్వారా ముస్లింలకు అవగాహన కలిగిస్తామన్నారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ డి.ఎ.హెచ్.ఓ కే.వి సత్యనారాయణ, డి.డి యం.రత్నజ్యోతి, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, వి.ఎ.యస్ డాక్టర్ యం. వెంకటేశ్వర రావు, ఎస్ఎస్ లు గోసరక్షణ సమితి సభ్యులు, హిందూ, ముస్లిం మత పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

## మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి....-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగుండం:(జనం రిపోర్టర్) :జిల్లాలోని పైలెట్ గ్రామాలలో మొదటి విడత మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెంబర్ 224 నందు పి.డి హౌసింగ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని చేపట్టిందని,ఈ పనులను పర్యవేక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం పెద్దపెల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మొదటి అంతస్తు రూమ్ నెంబర్ 224 నందు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని అన్నారు. మొదటి విడత పైలట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా సంబంధిత లబ్ధిదారులను మోటివేట్ చేయాలని అన్నారు.రెండవ విడత క్రింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శుల సహకారంతో నిర్మాణ పనులకు మార్కింగ్ చేయాలని, లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా వారికి ప్రభుత్వం నుంచి త్వరగా బిల్లులు అందే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, ఏఈ, హౌసింగ్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్-3, 2025 నుండి రాష్ట్ర వ్యాప్తముగా రెవెన్యూ సదస్సులను నిర్వహించుటకై ఆదేశాలు....-రెవెన్యూ డివిజనల్ అధికారి...



రామగుండం(జనం రిపోర్టర్) : తెలంగాణ ప్రభుత్వంతెలంగాణాను భూమి సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుటకై ప్రతిష్టాత్మకంగాచేసిన భూభారతి చట్టం-2025, భూభారతి నియమావళి-2025 అమలు పరచుటకై జూన్-3, 2025 వ తారీఖు నుండి రాష్ట్ర వ్యాప్తముగా రెవెన్యూ సదస్సులను నిర్వహించుటకై ఆదేశాలు జారీ చేయడం జరిగినది. అందులో భాగముగా పెద్దపల్లి డివిజన్ లోని అన్నీ మండలాలలోని రెవెన్యూ గ్రామాలలో జూన్-3, 2025వ. తారీఖు నుండి జూన్-20, 2025 వ తారీఖు వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి సదస్సులలో అధికారుల బృందాలు రెవెన్యూ గ్రామాల వారీగా సందర్శించి రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుంది. కావున రైతులందరు భూసమస్యల అర్జీలతో పాటు సంబంధిత పత్రాలు జత చేసి అధికారులకు సమర్పించవలసినదిగా ఇందుమూలముగా తెలియజేయనైనది. పెద్దపల్లి డివిజన్ లో జూన్-3,2025వ. తారీఖు నుండి జూన్-20,2025వ. తారీఖువరకు జరుగబోయే రెవెన్యూ సదస్సుల యొక్క షెడ్యూల్ రెవెన్యూ గ్రామాల వారీగా, పర్యటించే అధికారుల బృందాల వివరాలను ఇట్టి ప్రకటనకు జత చేయుచూ రైతుల అవగాహన కొరకు అన్నీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మాధ్యమాలలో ప్రచురించవలసినదిగా రెవెన్యూ డివిజనల్ అధికారి తెలిపారు.

# పోరాటాలతోనే సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం



అశ్వారావుపేట, (జనం రిపోర్టర్) :అశ్వారావుపేట మండలంలో తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బిఆర్ఎస్ జెండాతో పాటు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి, బీఆర్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వం, సకల జనుల ఉద్యమం, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ



రాష్ట్రం సిద్ధించిందని అన్నారు.చిమ్మ చీకట్లో ఒంటరిగా బయల్దేరి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని. సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తూ 10సం.లు పరిపాలించారని. పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని...మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తుందని...ప్రతి ఒకరిని రోడ్డుకు లాగేస్తుందని. అందాల పోటీలకు ఇచ్చిన ప్రాధాన్యత తెలంగాణలో ప్రజలకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వట్లేదని. బిఆర్ఎస్ పరిపాలనలో దేశానికే రోల్ మోడల్ గా ఉన్న తెలంగాణ నేడు ఈ చేతకాని కాంగ్రెస్ పాలనలో నవ్వులపాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి ఎప్పటికైనా గులాబీ జెండా మాత్రమే శ్రీరామరక్షని. 3సం.లో తిరిగి మళ్ళీ బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ముఖ్యమంత్రిగా కేసీఆర్ చూడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయస్థాయి
## కరాటే పోటీలలో చనుబండకు చెందిన విద్యార్థులు ప్రతిభ



చాట్రాయి(జనం రిపోర్టర్) :30వ జాతీయస్థాయి కరాటే పోటీలు 2025 ఖమ్మం జిల్లా ఖమ్మంలో, సుమన్ షోటో ఖాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ వారు ఆదివారం వర్తక సంఘం భవనంలో నిర్వహించిన కరాటే పోటీలలో ఏలూరు జిల్లా చాట్రాయి మండలం చనుబండ గ్రామానికి చెందిన, రేవంత్ డిఫెన్స్ స్కూల్(ఆర్డీఎస్ ) విద్యార్థిని,విద్యార్థులు ప్రతిభ కనబర్చారని ఆ సంస్థ ఫౌండర్ కోచ్ మరకాల రేవంత్ తెలిపారు.కరాటే విభాగంలో చనుబండ గ్రామానికి చెందిన ,ప్రథమ స్థానం, రెబ్బగంగావైష్ణవి,ద్వితీయ స్థానం, మోరంపూడి వల్లిక, రెబ్బ ఉమా సాయి వీక్షిత్ కైవసం చేసుకున్నారు.గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను ఏపీ మార్షల్ఆర్ట్స్ చీఫ్ కోచ్ రేవంత్ మరియు విద్యార్థిని విద్యార్థులను తల్లితండ్రులు అభినందించారు.

## స్వచ్ఛంద సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళులు...-మద్దెల దినేష్...




రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:జూన్ 02. తెలంగాణ రాష్ట్రం దశాబ్దాల పోరాటాల తర్వాత, ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం, ఇది కేవలం ఒక రాజకీయ సరిహద్దు కాదు, ఒక సంస్కృతి, భాష, మరియు సంప్రదాయాల యొక్క ఒక ప్రత్యేకమైన రాష్ట్రం 2014 జూన్ 2 న, ఇది ఒక కొత్త రాష్ట్రంగా ఆవిర్భావించి నేటికీ పదకొండు ఏళ్ళు అవుతున్న తరణంలో ఈ పాదకొండేళ్ళలో ఏలిన ప్రభుత్వాలు వందేండ్ల విధ్వంసం జరుగుతుందని సామాజిక కార్యకర్త లిమద్దెల దినేష్ ఆగ్రహం వ్యక్తం చేసారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం దగ్గరికి చేరుకొని స్థూపానికి పూలమాలవేసి అనంతరం ఘనంగా నివాళు లర్పించడం జరిగింది అన్నారు. అనంతరం ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సుమారు 1200 మంది విద్యార్థిలు యువత ప్రాణ త్యాగం చేసారని గుర్తు చేశారు. నాడు యూనివర్సిటీలు ఉద్యమ నిలయాలుగా మారారని పిల్లాడిని నుండి వృద్ధుడి వరకు పిడికిలి బిగించి




కన్నెర్ర చేసి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ఉద్యమాలు నిర్వహించడం జరిగిందన్నారు.మా నీళ్లు, మా నిధులు, మా ఉద్యోగాలు మాకు కావాలని పోరాటం చేసి రాష్ట్రాన్ని సిద్దించుకుంటే దొరల పాలనా గడిల పాలనాలు కొనసాగిస్తున్నారని, మిగులు రాష్ట్రంగా ఏర్పడితే అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేసారు.ఇక రామగుండం నగర పాలక సంస్థ అధికారులు అయితే అవినీతి తప్ప మరొక ద్యాస లేదని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ రోజున కానీ ప్రధాన చౌరస్తాలోని అమరవీరుల స్థూపన్ని ఘోరంగా అవమాపరిచారని అయిన ఆగ్రహం వ్యక్తం చేసారు.పోరాటాల పురిటి గడ్డ విప్లవ చైతన్యం కలిగిన విప్లవాల గని గోదావరిఖని లో కనీసం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అని తెలిసికూడా అమరవీరుల స్థూపనికి గౌరవ సూచికంగా అధికారికంగా ఎలాంటి అలంకరణ చేయకపోవడం అమరవిరులను అవమాన పర్చినట్టే అని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు.నిరంతరం రామగుండం నగర పాలక సంస్థ ముఖ్య అధికారులు అధికార పార్టీ నేతలకు అనుకూలంగా పనిచేస్తూ వారి మెప్పు పొందే ఎందుకే ప్రయత్నం చేస్తున్నారు తప్ప వారితో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అదేవిధంగా అమరవీరుల స్థూపాన్ని అగౌరవపరిచిన ప్రధాన అధికారులను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, సరిత, రామ, శిరీష, గడప శ్రీకాంత్, మల్లికార్జున్, రమాదేవి, స్వరూప, రామ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి పంపు ఆపరేటర్ కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం చేసిన గ్రామపంచాయతీ ఉద్యోగులు



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :ఇటీవల మరణించిన కొత్తపెల్లి గ్రామంచాయతీలో పంపు ఆపరేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న క్రీ:శే:కూరాకుల రవీందర్ అకాల మరణం చెందారు, ఈరోజు వారి చిత్ర పటానికి నివాళులర్పించి,వారికుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.రవిందర్ భార్య రేణుకకు,కుమారుడు జయప్రకాష్,కుమార్తె ఉష వివాహం జరిగినది,తల్లి లక్ష్మీ,గ్రామపంచాయతీ ఉద్యోగుల పక్షాన రూ:12100/ ఆర్థిక సహాయం చేయడం జరిగింది,ప్రభుత్వం నుండి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించి,ఇన్సూరెన్స్,ఇప్పిస్తాం,రోడ్డున పడ్డ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం అని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం నుండి తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో కారోబార్,బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల్ల సదానందం,పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు సంతోష్,కారోబార్,బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం హసన్ పర్తి మండల నాయకులు కేతపాక కొమురయ్య, చీకటి కొమురయ్య,మారపెల్లి రాకేష్,బండి రమేష్,అంబాల కుమార్,తగరం చిరంజీవి, కుక్కముడి నరేష్, బొక్క శోబాన్,కూనమల్ల రమేష్, పిట్ట రాజు,తోగర ఐలయ్య, ఇల్లందుల సదానందం,పాల్గొన్నారు

## నవాబ్ పేట్ మండల మార్కెట్ కమిటీ కార్యాలయంఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుక జాతీయ జెండాను
### ఆవిష్కరించిన మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు రాథోడ్ గీతా సింగ్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 2 (జనం రిపోర్టర్) : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నవాబ్ పేట్ మండల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ,ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాథోడ్ గీతా సింగ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల కోరిక తీర్చిన సోనియాగాంధీ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ , సోనియాగాంధీ కృషి ఫలితంగానే ఈరోజు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగింది. తద్వారా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతుంది. రాబోయే మూడు నాలుగు సంవత్సరాలలో దేశంలో రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచుతుందాన్నీ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాలీష్ బలంత్ రెడ్డి డైరెక్టర్లు, కందాడ నరసింహారెడ్డి , మహమ్మద్ ఖదీర్, చిట్టెపు రాజశేఖర్ రెడ్డి, చాకలి లింగం, కొకుంట్ల వెంకటేశం, మహేందర్ రెడ్డి, వడ్ల పార్వతమ్మ, అర్కతల అంజయ్య, అక్నాపూర్ బలరాం, మేనేపల్లి కలాం బాలరాజ్, కేశవ్ పల్లి తండా సాయిరాంతదితరులు పాల్గొన్నారు...

## బోడుప్పల్ లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు
## మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



మేడ్చల్ జిల్లా బోడుప్పల్ (జనం రిపోర్టర్) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా మాజీ జడ్పీటీసీ బోడుప్పల్ బీ.అర్.ఎస్. పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి రెడ్డి, మాట్లాడుతు 60 ఏళ్ల తెలంగాణ ప్రజల కలను ఒకే ఒకడుగా బయలుదేరి అలుపెరుగని పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్,కే దకుతుందన్నారు.కాంగ్రెస్, పార్టీ హామీలు అమలు చేసే వరకు పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ హ యాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతున్నదని అన్నారు. తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీ,లు పార్టీ ద్రోహం, దగా చేశాయన్నారు.ప్రజలు ఇప్పుడు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు.. ఈ కార్యక్రమం లో పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, మాజీ ఎం.పీ.టీ.సీ.ల భర్తలు ప్రతాప్ రెడ్డి, నాగేష్ గౌడ్, ( బీ అర్ ఎస్) డివిజన్ ఇంచార్జి లూ డివిజన్ అధ్యక్షులు ఉద్యమ కారులు మాజీ ప్రజాప్రతినిధులు యువజన నాయుకులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రమణయ్యపేట రేషన్ డిపోలో తనిఖీలు



ఏలేశ్వరం, (జనం రిపోర్టర్) :కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండలం రమణయ్యపేట రేషన్ డిపోలో తూనికలలో తేడాలు ఉండడంతో లబ్ధిదారులు స్థానిక తహసిల్దార్ కు సోమవారం ఫిర్యాదు చేశారు.ఈ మేరకు సివిల్ సప్లై ఆఫీసర్ జి రవి షాప్ నెంబర్ 28 తనిఖీ చేశారు. లబ్ధిదారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. షాపు యజమానురాలు అల్లూరి సత్య ను వివరణ అడిగారు.పాత పద్ధతిలోనే డబ్బాతో కొలత వేసి తూకం వేయడం వల్ల స్వల్ప తేడాలు వచ్చాయని డిప్యూటీ తాసిల్దార్ కు వివరించారు. చౌక దుకాణంలో స్టాప్ ను, డెలివరీ పుస్తకాలను



పరిశీలించారు.స్థానికుల ఫిర్యాదు మేరకు నివేదిక తాసిల్దార్ కు అందజేస్తామని తెలిపారు. ప్రస్తుతానికి ఈ చౌక దుకాణంలో సరుకులు సక్రమంగా పంపిణీ చేయబడుతున్నాయన్నారు. ఈ తనిఖీల్లో జె.అన్నవరం వీఆర్వో ఎం శ్రీనివాస్, రమణయపేట విఆర్ఓ టి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ఒక్క పథకమైన అమలు చేశారా?
## చంద్రబాబు మోసాలకు నిరసనగా 4న వెన్నుపోటు దినం

నిరసన ర్యాలీని విజయవంతం చేయాలి వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైస్సార్సీపీ శింగనమల సమన్వయకర్త సాకే శైలజనాథ్.



బుక్కరాయ సముద్రం (జనం రిపోర్టర్) :ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను వెన్నుపోటు పొడిచారని అనంతరం వెంకటరామిరెడ్డి, సాకే శైలజనాథ్ విమర్శించారు.బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో రామాలయం గుడి నందు ఈనెల 4వ తేదీ తలపెట్టబోయే వెన్నుపోటు దినం కార్యక్రమంపై మండల వైసీపీ శ్రేణులతో సాకే



శైలజనాథ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి, అనుబంధ సంఘాల పరిశీలకులు సురేంద్ర హాజరై, వెన్నుపోటు దినం నిరసన పోస్టర్లను వైసీపీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కల్లబొల్లి మాటలతో చంద్రబాబు నాయుడు ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. హామీలు అమలు చేయకుండా అరాచక పాలన సాగిస్తున్నారన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పై దాడులు చేయడమే కాకుండా అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజలను పీడిస్తున్నారన్నారు. హామీలు అమలపై కూటమి ప్రభుత్వంపై ఒత్తిడిని తీసుకురావడమే లక్ష్యంగా వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జూన్ 4వ తేదీన ఆయా నియోజకవర్గాల్లోని వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేయాలని కోరారు. నార్పల మండల కేంద్రంలో బస్టాండ్ దగ్గర నుంచి ప్రజలను భాగస్వామ్యం చేసుకొని ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు అనుబంధ సంఘ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సాకే శైలజనాథ్ కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్) : వికారాబాద్ 1995 - 2005 పదవ తరగతి విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికారాబాద్బార్ అసోసియేషన్ మరియు మాజీ కరస్పాండెంట్ బస్వరాజ్ దీప ప్రజ్వలన ప్రారంభించారుఅనంతరం పాఠశాలలో చదువుకున్న విద్యార్థులంతా ఒకచోట కలిసిన సందర్భం అనిర్వచనీయం. పాత మిత్రులందరికీ ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆనందంగా పాతరోజులు గుర్తు చేసుకున్నారు. అనంతరం అప్పటి గురువులను ఘనంగా సత్కరించి , పాదాభివందనాలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ అనంతరం పూర్వ విద్యార్థులను కలవడం ఆనందంగా ఉందన్నారు. ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో మా ముందుకు రావడం, మమ్మల్ని సన్మానించడం శుభ పరిణామం అన్నారు. విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని పలువు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అంతకుముందు పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ తమ ఉపాధ్యాయులు చూపిన దారిలో పయనించి తాము ఒక స్థాయికి ఎదగమని, అది మా గురువుల పుణ్యమే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా మాజీ ప్రిన్సిపాల్ జోష్ణ పూర్వపు విద్యార్థులు ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయండి
## పోస్టర్లను ఆవిష్కరించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



నందలూరు,(జనం రిపోర్టర్) :వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెన్నుపోటు దినోత్సవం పోస్టర్లను మండల వైఎస్ఆర్సిపి నాయకులు సోమవారం నాడు ఆవిష్కరించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సూచనల మేరకు పోస్టర్లను మండల ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ భూమన శివశంకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ నాయన పల్లి అనుదీప్ జయసింహ, జడ్పిటిసి గడికోట వెంకటసుబ్బారెడ్డి, శ్రీ సౌమ్యనాథ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ అరిగెల సౌమిత్రి చంద్రనాథ్, మండల వైఎస్ఆర్సిపి మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి, నందలూరు ఉప సర్పంచ్ ఇబ్బు లు ఆవిష్కరించినట్లు తెలిపారు.2024 సార్వత్రిక ఎన్నికల ముందు బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి జూన్ 4వ తేదీకి ఏడాది గడుస్తున్నా కూడా ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిన ఎన్డిఏ కూటమి ప్రభుత్వాన్ని ప్రజలలో దోషిగా నిలబెడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినోత్సవంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ర్యాలీలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలనికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు, నల్లదిమ్మాయి పల్లె సర్పంచ్ గీతాల నరసింహారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్ యాదవ్, గుండు మల్లికార్జునరెడ్డి, నడివీధి సుధాకర్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు షేక్ షావల్లి, గుణ యాదవ్, మంచా మురహరి, గట్టుమీద పల్లె రాఘవరెడ్డి, పాటూరు చంద్ర, రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, పాటూరు సర్పంచ్ మోహన్ రెడ్డి, గాల సుధాకర్ రెడ్డి, విజేయుడు,ఓర్సు శ్రీను, గంగి రెడ్డి, ఎలుమలై, ముమ్మడి శెట్టి సుధ, మోడపోతుల సుధ,పనతల గంగయ్య, ఎముక దుర్గయ్య, భూషణ, శర్మ, అజీజ్, మధు యాదవ్, మధు రాజు, షమీ, అరిగెల నాని, కాకి చంద్ర, ఆడపూరు రవిరాజు,ఆడపూరు శ్రీను, చింతకాయల గంగి నాయుడు, మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య, చింతకాయలపల్లె శంకర,అఖిల్, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకురాలు శ్రీవాణి, శివమ్మ, లక్ష్మీదేవి,తదితరులు పాల్గొన్నాం

## అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి.



వరంగల్ (జనం రిపోర్టర్) :జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించి,అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. లిఈ




సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు,సబ్బండ వర్గాల ప్రజలు ఉద్యమం చేయడం ద్వారా యూపీఏ ప్రభుత్వం శ్రీమతి సోనియా గాంధీ గారి నాయకత్వంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదని, నేడు మళ్ళీ ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఇల్లు లేని ప్రతీ కుటుంబానికి 5 లక్షల రూపాయల ఇందిరమ్మ ఇల్లు నర్సంపేట నియోజకవర్గంలో 3500 ఇండ్లను మంజూరు చేశామని, 175 కోట్ల రూపాయలు నియోజకవర్గంలో ఇళ్లకు ఖర్చు చేస్తున్నామని,మున్సిపాలిటీ పరిధిలో 500 ఇండ్లు 25 కోట్ల పైచిలుకు రూపాయలు ఖర్చుపెట్టి పేదవారికి ఇండ్లు కట్టించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందని అన్నారు.అంతేకాకుండా రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుద్యోగులైన యువతీ యువకులతో పాటు రైతులకు సైతం లబ్ధి చేకూరే విధంగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,మహిళలుకిసాన్ సెల్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఏర్పాటు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న తెలంగాణ సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్, జఫ్ఫర్గఢ్







, వరంగల్(జనం రిపోర్టర్) :జఫ్ఫర్గఢ్, జూన్ 2: కీర్తిశేషులు డాక్టర్ మోడపోతుల గుండయ్య, ఏజీబీఎస్సీ, రిటైర్డ్ ఎంపీడీవో జ్ఞాపకార్థంగా రూ.10,116 అమ్మవారి గుడి అభివృద్ధికి వారి కుమారుడు మోడపోతుల రామ మోహన్ సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. డాక్టర్ మోడపోతుల గుండయ్య సతీమణి మోడ పోతుల వెంకటసుబ్బమ్మ, కోడలు మోడపోతుల జానకి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు కలగాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరిగే హరిబాబు పాల్గొన్నారు.

## : వెన్నుపోటు దినం పోస్టర్ ను ఆవిష్కరించిన వైసీపీ నాయకులు



ఏలేశ్వరం(జనం రిపోర్టర్) :కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తికావస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసి వెన్నుపోటు పొడిచిన కారణంగా నిరసనగా జూన్ 4న నిర్వహించే "వెన్నుపోటు దినం" పోస్టర్ ను మండలంలోని యర్రవరం గ్రామములో సోమవారం నాడు మండల వైసీపీ అధ్యక్షుడు గొల్లపల్లి సురేష్, గొల్లపల్లి కాశి విశ్వనాద్ చేతులు మీదుగా బిశెట్టి అప్పాలరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అప్పాలరాజు మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన ప్రత్తిపాడులో నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమానికి మండల వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు అవ్వాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలిందని, దీనిని ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా ప్రతి వైసిపి కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు గుల్లంపూడి గంగాధర్, వైసిపి నాయకులుకేళంగి వీరబాబు,బుద్ధ నానాజీ,తోట గంగాధర్,తోట నాగేశ్వరరావు,దాసరి బుజ్జి, దెయ్యాల విష్ణు,రామిసెట్టి గోపి, రామిశెట్టి సత్యనారాయణ,మజ్జూరి రాజులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతారానికి దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన జిల్లా అదనాపూర్ ఎస్పీ టీ. వి. హనుమంతరావు!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 2 (జనం రిపోర్టర్) :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు ఎస్పీ టి.వి. హనుమంత్ రావు పోలీసు అధికారులు మరియు సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం, పోలీసు సిబ్బందిచే జాతీయ గీతాలాపన జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు మరియు పోలీస్ సిబ్బంది అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. "తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా, అంకితభావంతో తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. ప్రజాస్వామ్య పరిరక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత



కీలకమైనది" అని ఆయన చెప్పారు. ప్రతి ఒక్క పోలీసు అధికారి మరియు సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, ప్రజారక్షణే ధ్యేయంగా, ప్రజాసేవయే లక్ష్యంగా పనిచేస్తూ వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి డిఎస్పి జానయ్య , వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , ఏఆర్ డిఎస్పి వీరేశ్, పలువురు ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు, డిపిఓ కార్యాలయ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## : శ్రీ శ్రీ శ్రీ మారమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి విరాళం



నందలూరు, (జనం రిపోర్టర్) : కీర్తిశేషులు డాక్టర్ మోడపోతుల గుండయ్య, ఏజీబీఎస్సీ, రిటైర్డ్ ఎంపీడీవో జ్ఞాపకార్థంగా రూ.10,116 అమ్మవారి గుడి అభివృద్ధికి వారి కుమారుడు మోడపోతుల రామ మోహన్ సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. డాక్టర్ మోడపోతుల గుండయ్య సతీమణి మోడ పోతుల వెంకటసుబ్బమ్మ, కోడలు మోడపోతుల జానకి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు కలగాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరిగే హరిబాబు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించిన సింగరేణి కాంటాక్ట్ కార్మికులు "పోరాటంలో మిన్న ఫలాలు అనుభవించడంలో సున్నా"

సింగరేణి (జనం రిపోర్టర్) :కాంటాక్ట్ కార్మికుల ఆర్థిక సామాజిక స్థితిగతులపై నాయకులు ఆవేదన జూన్ రెండవ తేదీ సోమవారం నాడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మణుగూరు ఏరియా పివి కాలనీ మల్లారం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సింగరేణి కాంటాక్ట్ కార్మికులు తెలంగాణ తల్లి మెడలో పూలమాల వేసి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్ మాట్లాడారు నీళ్లు నిధులు నియామకాలు ప్రధాన లక్ష్యంగా దీర్ఘకాలం సాగిన తెలంగాణ పోరాటంలో అనేకమంది అమరులు అయ్యారని వారి త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు నేటి వరకు ఎలాంటి లబ్ధి చేకూరలేదని "యూస్ అండ్ త్రో వాడుకో వదిలేయ్" అన్న సూత్రాన్ని అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుచేతనో పాలకులు కాంటాక్ట్ కార్మికుల వేతన పెంపు సమస్యను క్రమబద్ధీకరణ సమస్యను పరిష్కరించలేదని ఆయన వాపోయారు. చిరు జీతాలతో కుటుంబ పోషణ ఎంతటి భారమైందో ఏ కాంటాక్ట్ కార్మికున్ని కదిలించినా కన్నీళ్లతో తమ కడుపులో కష్టాన్ని చెప్పుకుంటారని అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదన్నారు. వచ్చే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికన్నా తమ బ్రతుకుల్లో వెలుగు నింపాలని ఆయన ఆకాంక్షించారు సందర్భంగా అందరికీ తెలంగాణ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బి హతిరామ్, జి రమేష్, భోగి ఉపేంద్ర, వేముల మేరీ, రాంబాయి, నిర్మల, నాగేశ్వరరావు, నాగరాజు, మడకం మంగయ్య, బక్కయ్య, కారం భీమ్, గంట నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు

## పడకేసిన పారిశుధ్యం మెయింటినెన్స్ లేకపోవడంతో కాలువలో చెత్తాచెదారం



ఏలేశ్వరం,(జనం రిపోర్టర్) :ఏలేశ్వరం నగర పంచాయతీలో పారిశుధ్యం పడకేసిందని ప్రజల గగ్గోలు పెడుతున్నారు. 20 వార్డులు ఉన్న నగర పంచాయతీలో మురికి నీరు పోయేందుకు మురికి కాలవల నిర్మాణం జరగలేదు. ప్రతి వార్డులోనూ మురుగు కాల్వలు, మెయింటినెన్స్ లేకపోవడంతో కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి మురుగునీరు ప్రవహించలేని దుర్భర పరిస్థితుల్లో తయారయ్యాయి. ఇది ప్రజలకు ఆరోగ్యాన్నీ కి కారణమైన ఈగలు, దోమలు పలు రకాల క్రిమి కీటకాలు పుట్టుకకు ఆవాసాలుగా మారాయి. 20 వార్డులో ఎక్కడ చూసినా మురికి కాలువలు ఇలాగే దర్శనమిస్తున్నాయి.వర్షం వస్తే చాలు మురికి నీరు రోడ్లపైనే దర్శనం ఇస్తుంది. ముఖ్యంగా అణగారిన వర్గాలు నివాసం ఉంటున్న, మందుల



కాలనీ నీ మురుగునీరు కమ్మేసింది. ఇది మిగతా వార్డులకు దిగులు ఉండడంతో పైవార్డుల్లో మురుగునీరు అంతా మందులు కాలనీలోకి వచ్చి చేరుతుంది. దీంతో భరించలేని దుర్భరమైన వాసనతో ఆ కాలనీ కంపు కొడుతుంది.కనీసం ఇటువైపు కన్నెత్తి చూసిన ప్రజా ప్రతినిధులు కంపు భరించలేక రావడం లేదు. నాగరిక సమాజంలో ఉంటున్న, పాలకులకు అట్ట అడిగిన వర్గాల ప్రాంతాలపై చిన్నచూపు తగదని ఆరోపిస్తున్నారు.చైతన్య నగర్, దిబ్బలపాలెం,మందులు కాలనీ, లింగవరం కాలనీ,వెంగళరావు కాలనీ ఇలా అన్ని ప్రాంతాలలో పారిశుధ్యం పడకేసింది.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంలో భాగంగా

నేడు రాష్ట్ర గ్రామాల్లో ప్రత్యేక పాలన అధికారులచే ఆవిష్కరించబడిన జండా కార్యక్రమాలు





చిగురుమామిడి (జనం రిపోర్టర్ ) కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని మధుమాణిక్యం గ్రామంలో గ్రామ పాలన ప్రత్యేక అధికారి గౌరవ శ్రీ ఎం రమేష్ గారు చిగురుమామిడి మండల తాసిల్దార్ గారి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరిగింది, ఇట్టి కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చక్రం మౌనిక, ఫీల్డ్ అసిస్టెంట్ పచ్చిమట్ల మధుసూదన్, బిల్ కలెక్టర్ కంరోద్దీన్, స్వప్న గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొని ఈ ఆవిష్కరణలో భాగంగా జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు.

# అమరుల ఆశయాలకు



(జనం రిపోర్టర్) :ప్రజల ఆ కా ం క్షు ల కు ం ే ప ద ల సంక్షేమానికిరైతుల సాగు స్వప్నాలకుఆడబిడ్డల ఆర్థిక స్వావలంబనకుయువత బంగారు భవితకురాబోయే రోజుల్లో నిరంతరం ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర సాధన ముఖ్య ఉద్దేశ్యం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి , ఉన్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలతో ... ఇట్టి కార్యక్రమంలో నేడు బండారు దత్తాత్రేయ మరియు నెమూరి శంకర్ గౌడ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రచార కార్యదర్శిఆర్ కే సాగర్ జనసేన పార్టీ గ్రేటర్ సభ్యులు మాది రెడ్డి దామోదర్ రెడ్డి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చీపురుగూడెంలో ఫారెస్ట్ భూములు తేల్చండి కలెక్టర్ ధాత్రి రెడ్డి ఫారెస్ట్ రెవెన్యూ అధికారులకు ఆదేశాలు....



చాట్రాయి: (జనం రిపోర్టర్) : ప్రస్తుతం రికార్డులు పక్కనపెట్టి 1964 ఫారెస్ట్ యాక్ట్ 15 నోటిఫికేషన్ ప్రకారం జాయింట్ సర్వే చేసి ఫారెస్ట్ భూములు తేల్చమని ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి ఫారెస్ట్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం రైతు బొట్టు లక్ష్మణరావు కోళ్ల ఫారాలు నిర్మించిన వివాదాస్పదమైన పది ఎకరాల భూమిని స్వయంగా జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా 2021లో తను భూమిని కొని రిజిస్ట్రేషన్ చేయించు కున్నానని, ఈ భూమికి సంబంధిం చిన లింక్ డాక్యుమెంట్లు మదర్ డాక్యుమెంట్లు అన్నీ ఉన్నాయని



పక్కా లీగల్ భూమి అని తెలిసే కొనుగోలు చేశానని, అయితే గ్రామంలో కొందరు రాజకీయ కక్షతో ఇది ఫారెస్ట్ భూమి అని కంప్లైంట్ చేయడం జరిగిందని, తన వద్ద ఉన్న పక్కా లీగల్ డాక్యుమెంట్స్ అని, సస్పెండ్ అయిన చాట్రాయి తాసిల్దార్ ప్రశాంతి తనను 50 లక్షల రూపాయలు లంచం అడుగ గా నేను ఇవ్వనన్నందుకు నా భూమిని ఫారెస్ట్ భూమిగా రాస్తాన న్నారని అదేవిధంగా ఇన్ని డాక్యు మెంట్స్ ఉన్నప్పటికీ లంచం ఇవ్వలేదని కక్షతో 20 సంవత్స రాలుగా రైతు భూమిగా ఉన్న భూమిని ఫారెస్ట్ భూమిగా కలెక్టర్కు రిపోర్టు రాశారని రైతు బొట్టు లక్ష్మణరావు జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి కి తెలపగా ఈ డాక్యు మెంట్లన్నీ పక్కనపెట్టి ముందు మన ఫారెస్ట్ భూమి ఉన్నదా లేదా తేల్చ మని 1964 ఫారెస్ట్ యాక్ట్ 15 నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు సరిహద్దులు ప్రకారం సర్వే చేసి బౌండరీ నిర్ధారించాలని, సదరు 10 ఎకరాల భూమి ఫారెస్టు లోపల ఉన్నదా బయట ఉన్నదా తేల్చిన తర్వాత అప్పుడు ఏం చేయాలనేది నిర్ణయిస్తామని అధికారులను ఆదేశించారు. నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ రాజ్,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ రేంజర్ కార్యాలయం సిబ్బంది చాట్రాయి తాసిల్దార్ ఈశ్వర్ వారి రెవెన్యూ సిబ్బంది మండల సర్వేర్లు చీపురుగూడెం సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఇద్దరు అత్యంత ప్రొఫెషనల్ నేరస్తులను పట్టుకున్న పోలీసులు...

### - జీడిమెట్ల పోలీసులు, క్రైమ్ సిసిఎస్ బాలనగర్ బృందాలు

- సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మెహంతి నేతృత్వంలో బాలనగర్ డిసిపి సత్యనారాయణ మార్గదర్శకాలతో ఆటోమొబైల్ దొంగతనాల పాల్పడుతున్న ఇద్దరు నేరస్తులను రిమాండ్ కు తరలించారు.




, జూన్ 02, దుండిగల్ మండలం, పటాన్ బాబా :-(జనం రిపోర్టర్) : అత్యంత ప్రొఫెషనల్ కిల్లర్స్ ను పట్టుకున్న సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్నటువంటి జీడిమెట్ల పోలీస్ సిసిఎస్ బలగాలు ఇద్దరు నేరస్తులను పట్టుకోవడం జరిగింది, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్నటువంటి జీడిమెట్ల పెట్ బషీర్బాగ్ సూరారం బేగంపేట ప్రాంతాలలో వాహనాలను దొంగలిస్తున్నటువంటి ప్రొఫెషనల్ కేటుగాళ్ల పట్టుకున్న పోలీసులు, ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మెహంతి మాట్లాడుతూ... సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను బాలానగర్ సిసిఎస్ టీం, జీడిమెట్ల పోలీస్ క్రైమ్ టీం వారు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు, నిందితులు నక్క శ్రీనివాస్ రావు 32 సంవత్సరాలు నివాసం ఆర్ బి ఓ సాయి బాట నగర్ డిఏ జీడిమెట్ల కుత్బుల్లాపూర్ వాసిగా గుర్తించారు మరొక వ్యక్తి మహమ్మద్ వయస్సు 26 సంవత్సరాలు ఆర్ /ఓ బౌరంపేట దుండిగల్ ప్రాంతానికి చెందిన వాడిగా గుర్తించారు, నిందితులిద్దరూ 2014 నుండి సైబరాబాద్ పోలీస్ పరిధిలో జీడిమెట్ల, సూరారం, పెట్ బషీర్బాత్ నేరేడ్మెట్ కుషాయిగూడ షామీర్పేట్ రాచకొండ కమిషనరేట్ పరిధిలో మోటార్ సైకిల్ చోరీలకు పాల్పడి నేటి వరకు 15 కేసులు వారిపై ఉన్నట్లు గుర్తించారు, నక్క శ్రీనివాస్ వృత్తిరీత్యా మొబైల్ రిపేర్లు చేసేవాడని సరదాల కోసం మోటార్ వాహనాలను దొంగలించేవాడని వాటిని రైడింగ్ కోసం వాడేవాడని తెలిపారు, శ్రీనివాస్ పై ఐదు కేసులు ఉన్నాయని వాటిలో భాగంగా మూడుసార్లు జైలుకు కూడా పోయి రావడం జరిగిందని అన్నారు, అతనితోపాటు సూరారం లో ఉంటూ మహమ్మద్ షోయబ్ తో కలిసి మోటార్ వాహనాలను దొంగలిస్తూ వాటిని అమ్మి సొమ్ము చేసుకుని జలసాలు చేసేవారని తెలిపారు, షోయపై ఇప్పటివరకు ఎనిమిది కేసులు ఉన్నాయని ఆరుసార్లు జైలుకు పోయి వచ్చినట్లు వారు పార్కింగ్ లో ఉన్న వాహనాలనే కాకుండా రోడ్డు ప్రక్కన నిలిపినటువంటి వాహనాలను కూడా దొంగలించేవారని శ్రీనివాస్ మాత్రం వాహనాలను దొంగిలించి వాటిపై రైడింగ్ లు చేస్తూ కాలక్షేపం చేసేవాడని సరదాల కోసం మాత్రమే వాహనాలను దొంగలించడం జరిగిందని అన్నారు, షోయబ్ మాత్రం వాహనాలను దొంగలించి వాటిని అమ్ముకొని సొమ్ము చేసుకునేవాడని తెలిపారు, వీరిద్దరిని అదుపులోకి తీసుకొని వాళ్ల దగ్గర నుండి ఒకటి వెర్నా కారు, 8 మోటర్ బైకులు, మరొకటి అశోక్ లేలాండ్ వాహనాలను రికవరీ చేయడం జరిగింది, వాటి విలువ సుమారు 12 లక్షల రూపాయలు విలువ కలిగిన వాటిని రికవరీ చేసినట్లు తెలిపారు, సోమవారం వారిద్దరిని రిమాండ్కు పంపించడం జరిగింది, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రేట్ పరిధిలో ఉన్నటువంటి ప్రజలు అప్రమత్తంగా ఉండి షాపింగ్ మాల్స్ హొటల్స్ మెట్రో రైల్ ఇతర పార్కింగ్ ప్రాంతాలలో వాహనాలు నిలిపినప్పుడు సెక్యూర్ ప్రాంతాలను చూసుకొని వాటి వద్ద మాత్రమే వాహనాలను పార్కు చేసుకోవాలని వాటికి లాక్ చేసుకుని మాత్రం వెళ్లాలని అవినాష్ మెహంతి తెలిపారు, ఈ కార్యక్రమంలో బాలనగర్ డిసిపి సత్యనారాయణ, బాలనగర్ ఏసిపి నరేష్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు మల్లేష్, కనకయ్య, డి ఐ జీడిమెట్ల,సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాజు, ఎస్సై పోచయ్య, గిరీష్, శ్యాంబాబు తో పాటు పోలీస్ సిబ్బంది అర్జున్, విశాల్ రాజ్ కుమార్,క్రైమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com